క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

యాదగిరిగుట్ట: మున్సిపాలిటీ పరిధిలో గురువారం సాయంత్రం 4 గంటల నుంచి 6 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ సురేంద్ర నాయుడు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సబ్ స్టేషన్‌లో పవర్ ట్రాన్స్‌ఫార్మర్స్‌ను ఏర్పాటు చేస్తున్నందున పట్టణంలోని కొత్త గుండ్లపల్లి, పాత గుండ్లపల్లి, బీసీ కాలనీ, నల్ల పోచమ్మ వాడకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు తెలిపారు.

బ్రిడ్జి నిర్మాణ పనుల పరిశీలన

భువనగిరి : మండలంలోని నందనం – సిరివేణికుంట వెళ్లే మార్గంలో నిర్మిస్తున్న బ్రిడ్జి నిర్మాణ పనులను బుధవారం మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పనులు నిలిచిపోవడంతో బ్రిడ్జి నిర్మాణం ఆలస్యమైందని బీఆర్ఎస్ చేసిన ధర్నాలతో తిరిగి పనులు ప్రారంభించారన్నారు. ఆయన వెంట పార్టీ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి, మాజీ జెడ్పీటీసీ బీరు మల్లయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు, పార్టీ పట్టణ, మండల కమిటీ అధ్యక్షుడు ఏవీ కిరణ్‌కుమార్, జనగాం పాండు, శ్రీనివాస్, ధనుంజయ్, మురళీ, అశోక్, భాస్కర్ పాల్గొన్నారు.

ఆలయ హుండీ లెక్కింపు

వలిగొండ : మండలంలోని వెంకటాపురంలో గల శ్రీమత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో గల హుండీలను బుధవారం లెక్కించారు. 4నెలల 10రోజులకు 18,34,671 రూపాయల ఆదాయం వచ్చిందని తెలిపారు. కల్యాణం సందర్భంగా భక్తులు సమర్పించిన కానుకల నుంచి రూ.30,380 ఆదాయం వచ్చినట్లు ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కొమ్మారెడ్డి నరేష్ కుమార్ రెడ్డి, కార్య నిర్వాహణాధికారి మోహన్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ కమిషనర్ కార్యాలయ అధికారి నిఖిల్ , ఆలయ కమిటీ ధర్మకర్తలు, అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఏసీపీపై చర్య తీసుకోవాలి

యాదగిరిగుట్ట: బీఆర్ఎస్ నాయకులపై దురుసుగా ప్రవర్తించిన యాదగిరిగుట్ట ఏసీపీ రమేష్‌పై పోలీస్‌శాఖ ఉన్నతాధికారులు చర్య తీసుకోవాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు తనను వ్యక్తిగతంగా దూషించారని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసేందుకు వెళ్తే ఏసీపీ రమేష్ మధ్యలో జోక్యం చేసుకుని దురుసుగా ప్రవర్తించి, కాంగ్రెస్ నాయకుడిలా మాట్లాడారని ఆరోపించారు. అనంతరం ఏసీపీ రమేష్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ సీఐ రమేష్‌కు వినతిపత్రం అందజేసి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ ఇమ్మడి రాంరెడ్డి, బీఆర్ఎస్ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి, ఏఎంసీ మాజీ చైర్మన్ గడ్డమీది రవీందర్ గౌడ్, నాయకులు మిట్ట వెంకటయ్య, భీమగాని నర్సింహగౌడ్, ఆవుల సాయి, తోటకూరి బీరయ్య, ఒగ్గు బిక్షపతి, సయ్యద్ బాబా, పేరబోయిన సత్యనారాయణ, ఆరె మల్లేష్, షేక్ దావూద్, బర్ల శివయ్య ఉన్నారు.

మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాలి

భువనగిరిటౌన్ : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు దుంపల మల్లారెడ్డి స్ఫూర్తితో మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ అన్నారు. మంగళవారం స్థానిక దుంపల మల్లారెడ్డి మెమోరియల్ భవనంలో సీపీఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో దుంపల మల్లారెడ్డి వర్ధంతిని నిర్వహించారు. కా ర్యక్రమంలో నాయకులు కొండమడుగు నర్సింహ్మా, బట్టుపల్లి అనురాధ, మాటూరి బాలరాజు, కోమటిరెడ్డి చంద్రా రెడ్డి, మాయ కృష్ణ, వల్దాసు అంజయ్య, రాంబాబు పాల్గొన్నారు.

యువకుడు అదృశ్యం

చౌటుప్పల్ : చౌటుప్పల్ పట్టణ కేంద్రానికి చెందిన యువకుడు అదృశ్యమయ్యాడు. సీఐ మన్మథకుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. చౌటుప్పల్ పట్టణ కేంద్రానికి చెందిన దోనూరి కృష్ణారెడ్డికి భార్య ఉమారాణి, కుమారుడు జశ్వంత్‌రెడ్డి ఉన్నారు. కొన్ని కారణాలతో కృష్ణారెడ్డి, ఉమారాణి వేర్వేరుగా ఉంటున్నారు. జశ్వంత్‌రెడ్డి తండ్రి వద్దనే ఉంటున్నాడు. మంగళవారం మధ్యాహ్నం జశ్వంత్‌రెడ్డి తన తల్లి వద్దకు వెళ్తున్నానని చెప్పి తండ్రి కృష్ణారెడ్డి వద్ద రూ.1000 తీసుకొని ఇంటి నుంచి వెళ్లాడు. ఎలక్ట్రీషియన్‌గా పనిచేస్తున్న కృష్ణారెడ్డి సాయంత్రం ఇంటికి వచ్చేసరికి తాళం వేసి ఉంది. జశ్వంత్‌రెడ్డి సెల్‌ఫోన్ ఇంట్లోనే ఉండగా అతడు కనిపించలేదు. దీంతో బుధవారం కృష్ణారెడ్డి చౌటుప్పల్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ పేర్కొన్నారు.

వివాహిత..

చౌటుప్పల్: వివాహిత తన ఇద్దరు పిల్లలతో కలిసి ఇంటి నుంచి వెళ్లిపోయింది. బుధవారం చౌటుప్పల్ సీఐ మన్మథకుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. చౌటుప్పల్ పట్టణానికి చెందిన బుడ్డ నాగరాజుకు 14ఏళ్ల క్రితం సుజాతతో వివాహం జరిగింది. వీరికి కుమారులు గౌతమ్, నిఖిల్ ఉన్నారు. భార్యాభర్తల మధ్య వారం రోజుల క్రితం గొడవ జరిగింది. ఈ క్రమంలో తాపీ మేస్త్రీగా పనిచేసే నాగరాజు ఈ నెల 24న చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని వలిగొండ రోడ్డులో పనికి వెళ్లాడు. అదే రోజున మధ్యాహ్నం అతడు భోజనానికి ఇంటికి వెళ్లగా ఇంటికి తాళం వేసి ఉంది. భార్యకు ఫోన్ చేయగా స్విచ్ఛాఫ్ వచ్చింది. ఎంత వెతికినా ఆచూకీ లభించకపోవడంతో నాగరాజు బుధవారం చౌటుప్పల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

ప్రయాణం.. ప్రాణ సంకటం

- పూర్తికాని కాటేపల్లి బ్రిడ్జి పనులు
- దుమ్ము లేస్తుండడంతో నిత్యం ప్రమాదాలు
- త్వరగా బ్రిడ్జి పనులు పూర్తి చేయాలని వేడుకోలు



కాటేపల్లి బ్రిడ్జి వద్ద అదుపు తప్పి పల్టీకొట్టిన లారీ (ఫైల్)



కంకరతేలి అధ్వానంగా ఉన్న కాటేపల్లి బ్రిడ్జి

మోటకొండూర్: మోటకొండూరు నుంచి కాటేపల్లి వరకు ఉన్న రోడ్లు సక్రమంగా లేవు. ఈ దారిలో ప్రయాణం నరకప్రాయంగా మారింది. కాటేపల్లి ప్రధాన రహదారి వెంట చేపట్టిన బ్రిడ్జి నిర్మాణ పనులు నత్తనడకన సాగుతున్నాయి. గత కొన్నేళ్లుగా బ్రిడ్జి పనులు పూర్తికాకపోవడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. బ్రిడ్జి వద్ద కంకర తేలి దుమ్ము లేస్తుండడంతో నిత్యం ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. గత 15 రోజుల్లో 4 వాహనాలు ఇక్కడ అదుపు తప్పి ప్రమాదాలు చోటు చేసుకున్నాయంటేనే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. నిత్యం ప్రమాదాలు చోటు చేసుకుంటుండడంతో వాహనదారులు తమ ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని ప్రయాణించాల్సిన పరిస్థితి నెలకొంది. బ్రిడ్జి పనులు పూర్తి చేసేందుకు కాంట్రాక్టర్లు, అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపణలున్నాయి. ఈ దారిగుండా ప్రజాప్రతినిధులు, నాయకులు నిత్యం ప్రయాణిస్తు న్నా ఎవరూ పట్టించుకోవడం లేదని పలువురు వాపోతున్నారు. ముత్తిరెడ్డిగూడెం, కొండాపూర్ గ్రామాల సమీపంలోని రోడ్లు గుంతలు పడి ప్రమాదకరంగా మారాయి. మూలమలుపుల వద్ద సబంధిత ఆర్అండ్‌బీ అధికారులు సూచిక బోర్డులను కూడా ఏర్పాటు చేయలేదని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి కాటేపల్లి బ్రిడ్జి పనులు పూర్తి చేయించడంతో పాటు..గుంతలమయంగా మారిన రోడ్లకు మరమ్మతులు చేయించాలని పలువురు కోరుతున్నారు.

బ్రిడ్జి పనులు పూర్తి చేయాలి



“రోజు వందల కొద్ది వాహనాలు కాటేపల్లి బ్రిడ్జి మీదుగా రాకపోకలు సాగిస్తుంటాయి. ఇక్కడ నిర్మిస్తున్న బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తికాకపోవడంతో దుమ్ము లేస్తోంది. దీంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. రాత్రి వేళల్లో బావుల వద్ద ద్విచక్రవాహనాలపై వస్తున్న క్రమంలో ఇబ్బందులు పడాల్సి వస్తోంది. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి బ్రిడ్జి పనులు పూర్తి చేయాలని కోరుతున్నాం.

– పచ్చిమట్ల మధు, కాటేపల్లి

బ్రిడ్జిపై దుమ్ము లేస్తోంది



“కాటేపల్లి, ముత్తిరెడ్డిగూడెం, కొండాపూర్ గ్రామాల్లో నిత్యం రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. కాటేపల్లి బ్రిడ్జి పనులు పూర్తి కాలేదు. బ్రిడ్జిపై కంకర తేలి దుమ్ము లేస్తోంది. మూలమలుపుల వద్ద ఎలాంటి సూచిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడం ఇబ్బందులు పడుతున్నాం. రోడ్డుపై వేగంగా వాహనాలు రాకుండా బారికేడ్లు ఏర్పాటు చేయాలని కోరుతున్నాం.

– ఆదెపు శ్రీనివాస్,ముత్తిరెడ్డిగూడెం

ప్రజా సమస్యలను విస్మరించిన కేంద్రం



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

రామన్నపేట : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మతం పేరుతో ప్రజల్లో వైషమ్యాలు పెంచి ప్రజా సమస్యలను విస్మరించిందని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ అన్నారు. మండల సమగ్రాభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం సీపీఎం చేపట్టిన ప్రజా చైతన్య పాదయాత్ర బుధవారం మునిపంపుల, దుబ్బాక , కొత్తగూడెం, లక్ష్మాపురం, శోభనాద్రిపురం, నీర్నెముల గ్రామాల మీదుగా సాగింది. మంగళవారం రాత్రి మునిపంపులలో జరిగిన సభలో వారు పాల్గొని మాట్లాడుతూ.. డీలిమిటేషన్ ద్వారా పార్లమెంట్‌లో దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం తగ్గించేందుకు కేంద్రం కుట్ర చేస్తుందని ఆరోపించారు.అనంతరం గుర్రపుడెక్క ఆకుతో నిండిన ఆసిఫ్‌నహర్ కాలువను పరిశీలించారు. కార్యక్రమంలో నాయకులు మేక అశోక్‌రెడ్డి, జెల్లెల పెంటయ్య, బొడ్డుపల్లి వెంకటేశం, అనంద్, కందుల హన్మంత్, విజయభాస్కర్, గొరిగె సోములు, సైదులు, రజిత, కొమ్ము అంజమ్మ పాల్గొన్నారు.

సకాలంలో రుణాలు చెల్లించాలి

అడ్డగూడూరు : రైతులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించాలని సింగిల్ విండో చైర్మన్ కొప్పుల నిరంజన్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్‌టీ లోన్లను క్రాఫ్ లోన్లుగా మార్చుకోవాలన్నారు. 8కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అనంతరం సంఘం కార్యనిర్వహణాధికారి వెంకటేశ్వర్లు సంఘం అర్ధవార్షిక పరిపాలన నివేధిక, జమా ఖర్చుల అమోదును చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ చేడే చంద్రయ్య, డైరెక్టర్లు పోగుల నర్సిరెడ్డి, వేముల భిక్షం, శ్రీశైలం, వీర స్వామి, ఎల్లమ్మ, మోత్కూర్ మార్కెట్ వైస్ చైర్మన్ నర్సిరెడ్డి, డైరెక్టర్లు పాల్గొన్నారు.

బిల్లపాటి గోవర్ధన్‌రెడ్డికి ప్రకృతి రత్న అవార్డు



అవార్డు అందుకుంటున్న బిల్లపాటి గోవర్ధన్ రెడ్డి

మోత్కూరు: మున్సిపాలిటీ పరి ధిలోని ఆరెగూడెం గ్రామానికి చెందిన రైతు బిల్లపాటి గోవర్ధన్‌రెడ్డికి ప్రకృతి రత్న -2025 అవార్డు లభించింది. . గో ఆధారిత సహజ వ్యవసాయంపై బుధవారం ఎస్‌టీఆర్ జిల్లా పెనుగంచిప్రోలులో నిర్వహించిన సదస్సులో ఆయన అవార్డును అందుకున్నారు.

గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి

- అదనపు కలెక్టర్ వీరారెడ్డి



చౌటుప్పల్ : పౌష్టికాహారం అందజేస్తున్న అదనపు కలెక్టర్ వీరారెడ్డి

చౌటుప్పల్ : గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలని అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు. అమ్మకు భరోసా కార్యక్రమంలో భాగంగా అధికారులు బుధవారం పట్టణ కేంద్రంలోని శివాజీనగర్‌లో గర్భిణి మమత ఇంటికి వెళ్లారు. ఈ సందర్భంగా ఆమె యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. న్యూట్రీషియన్ కిట్‌ను అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ హరికృష్ణ, మండల వైద్యాధికారి చింతకింది కాటంరాజు, ఎంపీడీఓ సందీప్‌కుమార్, ఆర్ఐ సుధాకర్, సిబ్బంది సత్యనారాయణ, లక్ష్మి, ప్రశాంతి, బాలశ్రీ, లావణ్య, శ్యామల పాల్గొన్నారు.

మోత్కూరు : అమ్మకు భరోసా కార్యక్రమంలో భాగంగా మండంలోని పలు గ్రామాల్లోని గర్భిణుల ఇంటికి అధికారులు వెళ్లి వారి యోగా క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పాడిచేడు గ్రామంలోని గర్భిణుల ఇళ్లకు జిల్లా చైల్డ్ హెల్త్ ఇమ్యూనైజేషన్ ప్రోగ్రాం అధికారి రామకృష్ణ, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హేమంత్‌కుమార్, కె.శ్రీనివాస్, ఎంఎల్‌హెచ్‌పి ఎడ్ల దివ్యశ్రీ, ఏఎన్ఎంలు, ఆశాలు, అంగన్‌వాడీ టీచర్లు వెళ్లారు. మోత్కూరు మున్సిపల్ పరిధిలోని కొండగడపలో డాక్టర్ అమరావతి, సీహెచ్ఓ దేవకి, రాజన్నగూడెం గ్రామంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వాణిశ్రీ, ఎంఎల్‌హెచ్‌పి త్రివేణి, ఊర్మిళ, పనకబండలో ఎంఎల్‌హెచ్‌పి ఉమారాణి, సుష్మలత, పాలడుగులో ఎంఎల్‌హెచ్‌పి స్వప్న, ఏఎన్ఎంలు, అంగన్‌వాడి టీచర్లు, ఆశ కార్యకర్తలు వెళ్లారు.

ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే నాణ్యమైన వైద్యం

అడ్డగూడూరు : ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే నాణ్యమైన వైద్యం అందుతుందని ఎన్‌సీడీ ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ సుమన్ కళ్యాణ్ అన్నారు. బుధవారం అమ్మకు భరోసా కార్యక్రమంలో భాగంగా మండలంలోని కంచనపల్లి, గట్టుసింగారం గ్రామాల్లో గర్భిణుల విగ్నేశ్వరి, శిరీష ఇళ్లకు వెళ్లి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో అందుతున్న వైద్య సేవలను వివరించి వారికి న్యూట్రిషన్ కిట్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి భరత్ రాథోడ్ సూపర్ వైజర్ సరోజన శారద, వైద్య సిబ్బంది ఉన్నారు.

నిరుపేద ముస్లింలకు రంజాన్ తోఫా పంపిణీ



బీబీనగర్ : రంజాన్ తోఫా అందజేస్తున్న గూడూరు నారాయణరెడ్డి



భువనగిరిటౌన్ : రంజాన్ తోఫా అందజేస్తున్న నాయకులు

బీబీనగర్: పేద ముస్లింలకు రంజాన్ తోఫాలను అందించేందుకు ప్రధాని నరేంద్ర మోదీ 'సౌగాత్ ఏ మోదీ' పేరుతో చేపట్టిన కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యుడు గూడూరు నారాయణరెడ్డి తన గూడూరు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేద ముస్లింలకు బుధవారం రంజాన్ తోఫాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు అశోక్‌గౌడ్, రాష్ట్ర మైనార్టీ మోర్చ నాయకులు మహమూద్, గోపాల్‌రెడ్డి, మల్లారెడ్డి, ప్రభాకర్, జంగారెడ్డి, శ్రీకాంత్‌గౌడ్, సదానందగౌడ్, అస్గర్ ఆలీ, అహ్మద్ పాల్గొన్నారు.

భువనగిరిటౌన్ : నిరుపేదల ముస్లింలకు సయ్యద్ అస్మతుల్లా జ్ఞాపకార్థం బుధవారం మున్సిపాలిటీ 20వ వార్డు మాజీ కౌన్సిలర్ పచ్చల హేమలతజగన్ మోహన్, మాజీ కో ఆప్షన్ సభ్యుడు సయ్యద్ ముల్తానిషాలు రంజాన్ తోఫా అందజేశారు. కార్యక్రమంలో నరాల ఎట్టయ్య, వేలిగి సురేందర్, మహమ్మద్ అక్బర్, అరుణ్ షరీఫ్, చాగంటి సురేష్, పల్లెపాటి రామాంజనేయులు, నాగారం శంకర్, ఉబేద్, కర్తల జగన్, మాధగోని కిషన్ బాబు, మాటూరు శివ, ఇండ్ల బాలరాజ్, సద్దాం, భీష్మ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

బాధ్యతల స్వీకరణ

రాజాపేట: రాజాపేట తహసీల్దార్‌గా అనిత బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహించిన దామోదర్ ఇటీవల బదిలీపై హైదరాబాద్ సీసీఎల్‌ఏకు వెళ్లారు.

ఎల్ఆర్ఎస్ గడువు పొడగించాలని వినతి

బీబీనగర్: రాష్ట్ర ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ గడువు ఏప్రిల్ 30వరకు పొడగించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు కోమటిరెడ్డి చంద్రారెడ్డి కోరారు. బుధవారం సీపీఎం ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ హరికిషన్‌రావుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గాడి శ్రీనివాస్, సతీష్, శ్రవణ్‌కుమార్, కృష్ణ, అశోక్, సంతోస్, ప్రకాశ్, బాలయ్య పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల తనిఖీ

మోత్కూరు : మండలంలోని పాడిచేడు గ్రామంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను బుధవారం మండల పంచాయతీ అధికారి పైళ్ల జనార్దన్‌రెడ్డి తనిఖీ చేశారు. అనంతరం పంచాయతీ కార్యాలయం రికార్డులను పరిశీలించారు. ఆయన వెంట కార్యదర్శి రమేష్, ఫీల్డ్ అసిస్టెంట్ వీరస్వామి ఉన్నారు.

పంచాంగం ఆవిష్కరణ

భువనగిరి : పట్టణంలోని శ్రీ పచ్చలకట్టసోమేశ్వర స్వామి దేవాలయ ఆవరణంలో బ్రాహ్మణ సంఘం సేవా సంఘం ఆధ్వర్యంలో బుధవారం శ్రీ విశ్వావసు నామ సంవత్సర తెలుగు పంచాంగాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోచంపల్లి రమణారావు, పట్టణ అధ్యక్షుడు నాగరాజు శర్మ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు చందుపట్ల విశ్వేశ్వరరావు, రమేష్, కృష్ణమూర్తి, రమణరావు, శ్యామ్‌సుందర్‌రావు, మణిశర్మ, ఆలయ కమిటీ చైర్మన్ రాజు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలు ప్రారంభం

రామన్నపేట : మండలంలోని వెల్లంకి గ్రామంలో శ్రీ శంభులింగేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు బుధవారం ప్రారంభమయ్యాయి. గణపతి, నవగ్రహ, వాస్తుపూజ, మండపారాధన, అంకురార్పన బలిహరణ పూజలు నిర్వహించారు. బొడ్రాయితో పాటు ముత్యాలమ్మ, ఎల్లమ్మ గ్రామదేవతలకు బోనాన్ని నైవేద్యంగా సమర్పించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వనం సత్తయ్య, అర్చకులు పండిత్ల విద్యాసాగరశర్మ, సుమంత్‌శర్మ పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందు

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని కాశవాడ కాలనీలో గల జామ మసీదులో తహసీల్దార్ డి.రాంప్రసాద్ ఆధ్వర్యంలో బుధవారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు డాక్టర్ గుర్రం లక్ష్మీనర్సింహా రెడ్డి, ఎండీ.మజీద్, మహ్మద్‌అలీ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండీ.సమీర్, షాకీర్, వెంకటేశ్వర్లు, లింగాల నర్సిరెడ్డి, గుండగోని రామచంద్రు, బొల్లేపల్లి వెంకటయ్య, ఎర్రవెల్లి యాదయ్య, లెంకల వేణు, కె.ప్రభాకర్‌రెడ్డి, నిరంజన్‌రెడ్డి పాల్గొన్నారు.

వలిగొండ : మండలంలోని సంగెం గ్రామంలో ప్రముఖ పారిశ్రామిక వేత్త సురకంటి మురళీధర్ రెడ్డి, వేములకొండలో బీఆర్ఎస్ నాయకులు, మాజీ సర్పంచ్ ఆకుల మంజుల వెంకన్న ల ఆధ్వర్యంలో బుధవారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఆయా కార్యక్రమాల్లో కేశిరెడ్డి దయాకర్ రెడ్డి, కీసర రాంరెడ్డి, కాసుల కృష్ణ, జనార్దన్ రెడ్డి, ఎస్‌కే రసూల్, షరీఫ్, సలీం, జక్కుల వెంకటేశం, గంగాపురం లింగస్వామి, కీసరి కిరణ్ రెడ్డి పాల్గొన్నారు.

రూ.2.78లక్షలు పలికిన తైబజార్ వేలం

వలిగొండ : మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ పరిధిలో నిర్వహించే తై బజార్‌కు బుధవారం పంచాయతీ కార్యాలయ ఆవరణలో వేలం నిర్వహించారు. వలిగొండకు చెందిన పలుసం రాజు 2,78,500 రూపాయలకు వేలం దక్కించుకున్నట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారి సందీప్ రెడ్డి, కేదారీశ్వర్, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, బాబు, కూర శ్రీనివాస్, మారగోని శ్రీనివాస్, బత్తిని లింగయ్య, ఎమ్మె అలివేలు, పబ్బు మల్లేశం పాల్గొన్నారు.

బొమ్మగాని ధర్మభిక్షం ఆశయసాధనకు కృషిచేయాలి



భువనగిరిటౌన్ : ధర్మభిక్షం చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు



చౌటుప్పల్ : ధర్మభిక్షం విగ్రహానికి నివాళులర్పిస్తున్న యువజన సంఘం సభ్యులు

భువనగిరిటౌన్ : తెలంగాణ సాయుధ పోరాట యోధుడు బొమ్మగాని ధర్మ భిక్షం ఆశయసాధనకు కృషి చేయాలని, ఆయన పోరాట చరిత్రను పాఠ్యాంశంలో చేర్చాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు ఏశాల అశోక్ అన్నారు. బొమ్మగాని ధర్మక్షం వర్ధంతి పురస్కరించుకుని బుధవారం సీపీఐ జిల్లా కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఏశాల అశోక్, మాజీ ఎంపీపీ అతికం లక్ష్మీనారాయణ గౌడ్, సిపిఐ పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్, చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కస్తూరి బిక్షపతి, పట్టణ కార్యవర్గ సభ్యులు చొప్పరి సత్తయ్య, నాయకులు నాగపురి యాదగిరి, ముడుగుల ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట: పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో బుధవారం ధర్మ భిక్షం వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి కల్లెపల్లి మహేందర్, మున్సిపల్ మాజీ కో ఆప్షన్ సభ్యుడు పేరబోయిన పెంటయ్య, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు గోరేటి రాములు, పేరబోయిన మహేందర్, గోపగాని రాజు, మహిళా సమాఖ్య మండల కార్యదర్శి ఆరె పుష్ప, మద్దూరు భాగ్యమ్మ, కిష్టయ్య పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : ఆలేరు పట్టణ కేంద్రంలో మాజీ మంత్రి ధర్మభిక్షం వర్ధంతిని బుధవారం సీపీఐ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్, శ్రీనివాస్, బొడ్డు ఆంజనేయులు, లింగం రవి, వెంకటేష్ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో బొమ్మగాని ధర్మభిక్షం వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు గడ్డం దశరథ గౌడ్, పంజాల నర్సయ్య, గుండెగాని అయిలయ్య, రంగ సత్యనారాయణ, పోతగాని మల్లేశం గౌడ్, బూడిద శేఖర్, రంగ శేఖర్ పాల్గొన్నారు.

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలో సీపీఐ ఆధ్వర్యంలో బొమ్మగాని ధర్మభిక్షం వర్ధంతిని బుధవారం నిర్వహించారు. స్థానిక తంగడపల్లి చౌరస్తా వద్ద గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, భిక్షపతి, రాములు, శంకర్, నర్సింహ, సుధాకర్, అంజయ్య ఉన్నారు.

గౌడ యువజన సంఘం ఆధ్వర్యంలో..

పట్టణ గౌడ యువజన సంఘం ఆధ్వర్యంలో బొమ్మగాని ధర్మభిక్షం వర్ధంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బత్తుల లక్ష్మయ్య, తొర్పునూరి వెంకటేశం , బత్తుల శ్రీశైలం, తొర్పునూరి మల్లేష్, మొగుదాల రమేష్, సందగళ్ల సతీష్, బొడిగె బాలకృష్ణ, సుర్వి నర్సింహ్మా, ఊడుగు మల్లేష్, మారగోని అశోక్, చెరుకు లింగస్వామి, ఊడుగు రమేష్ పాల్గొన్నారు.

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని కేఆర్ భవన్‌లో సీపీఐ, గీత పనివారల సంఘం ఆధ్వర్యంలో బుధవారం ధర్మభిక్షం వర్ధంతిని నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్‌రెడ్డి, చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి పాశికంటి లక్ష్మీనర్సయ్య, గీత పనివారల సంఘం జిల్లా అధ్యక్షుడు చాపల అంజయ్య, సీపీఐ పట్టణ, మండల కార్యదర్శి అన్నెపు వెంకట్, పుల్కరం మల్లేష్, సత్తయ్య, బత్తిని శ్రీనివాసులు, ఎడ్ల నరేష్, బీసు సత్యనారాయణ, బోయిని వెంకన్న, లక్ష్మీనర్సయ్య పాల్గొన్నారు.

బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో..

బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో బుధవారం ధర్మ భిక్షం వర్ధంతిని నిర్వహించారు. కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్, నాయకులు కలిమెల నర్సయ్య, రమేష్, శివార్ల శ్రీనివాస్, నర్సింహ, మల్లయ్య, మత్స్యగిరి, పాల్గొన్నారు.

రామన్నపేట : మండల కేంద్రంలో ధర్మభిక్షం వర్ధంతిని బుధవారం గీత పనివారల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో గీత పనివారల సంఘం రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఎర్ర రమేష్, పరిటాల రవి, గంగాపురం వెంకటయ్య, బాలగొని మల్లయ్య, ఎర్ర వెంకటేష్, బత్తుల సత్తయ్య, బోయపల్లి మల్లేశం, వీరమల్ల ముత్తయ్య, బూపతి నర్సింహ, బాలగోని గణేష్ పాల్గొన్నారు.

గుండాల : మండలంలోని అనంతారం గ్రామంలో బుధవారం బొమ్మగానికి వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు కె.హరిశ్చంద్ర, మండల కార్యదర్శి అనంతుల రామచంద్రయ్య, పుల్లయ్య, స్వామి, గడ్డం చంద్రయ్య, జోలం కొమురయ్య పాల్గొన్నారు.

మోటకొండూర్: మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద గీత పనివారల సంఘం ఆధ్వర్యంలో బొమ్మగాని ధర్మభిక్షం వర్ధంతిని బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి బొలగాని సత్యనారాయణ, గాదెగాని మాణిక్యం, గాజుల వెంకటేష్, బొలగాని లక్ష్మీనారాయణ, వెంకటయ్య, సత్యనారాయణ, దూడల కొమురయ్య, సీస ఇస్తారి ఉన్నారు.

బొమ్మలరామారం : మండల కేంద్రంలో సీపీఐ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, మాజీ ఎంపీ బొమ్మగాని ధర్మభిక్షం వర్ధంతిని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి అన్నెమైన వెంకటేష్, పల్లపు మల్లేష్, ఉడుత మైసయ్య, తుమ్మల జయమ్మ, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ : మండల కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో బుధవారం బొమ్మగాని ధర్మ భిక్షం వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పోలేపాక యాదయ్య, ఎర్ర రమేష్, ఎల్లంకి మహేష్, సాయిని యాదగిరి, బోడిగ సుదర్శన్, సుద్దాల సాయి కుమార్, నర్సింహా చారి, ఏనుగుల రాములు, మంద రాములు, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలో కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో బుధవారం బొమ్మగాని ధర్మభిక్షం వర్ధంతిని నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు గునిగంటి మల్లేశ్‌గౌడ్, మక్తాల పోచయ్య, తండ వెంకటేశం, కందె యాదయ్య, సార బాలయ్య, చెర్కు అంజయ్య, బండి యాదగిరి, కొయ్యడ నర్సింహ, చెర్కు మల్లేశం, తండ కిషన్, కట్కూరి పాండురంగం పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం : మండల కేంద్రంలో ధర్మభిక్షం వర్ధంతిని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్మభిక్షం విగ్రహానికి పూలమాలలు వేసి నివాలర్పించారు. కార్యక్రమంలో గీతపనివారల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పందుల యాదగిరి, నాయకులు బద్దం యాదయ్య,నీళ్ళ గాలయ్య, మొగుదాల సత్తయ్య, రాపర్తి బుచ్చయ్య, నాయకులు బచ్చనగోని గాలయ్య, కలకొండ సంజీవ, రామకృష్ణ పాల్గొన్నారు.

కొనపురి సాంబశివుడికి నివాళి



భువనగిరి : సాంబశివుడి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే, నాయకులు

భువనగిరి : పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద కొనపురి సాంబశివుడి వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి, నాయకులు దూదిమెట్ల బాలరాజు యాదవ్,జడల అమరేందర్, కోల్పుల అమరేందర్, ఆంజనేయులు, పార్టీ పట్టణ, మండల కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు ఏవీ కిరణ్‌కుమార్, జనగాం పాండు, రచ్చ శ్రీనివాస్‌రెడ్డి, మల్లయ్య, ర్యాకల శ్రీనివాస్, ఇట్టబోయిన గోపాల్ పాల్గొన్నారు.

వలిగొండ : మండల కేంద్రంలోని దాసిరెడ్డిగూడెంలో కొనపురి సాంబశివుడి వర్ధంతిని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన స్మారక స్థూపం వద్ద బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి, దూదిమెట్ల బాలరాజ్‌లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో తుమ్మల వెంకట్ రెడ్డి, సురకంటి వెంకట్ రెడ్డి, పైళ్ల రాజవర్ధన్ రెడ్డి, మొగుళ్ల శ్రీను, పనుమటి మమతా నరేందర్ రెడ్డి, కొమురెల్లి సంజీవ రెడ్డి, కునాపురి కవిత, డేగల పాండరి, ఎ.వెంకన్న, ఆకుల వెంకన్న, స్వర్ణ లత అనిల్, ఎండీ అఫ్రోజ్, శ్రీశైలం పాల్గొన్నారు.

ఎత్తిపోతల పథకం మంజూరు చేయించాలని వినతి

చౌటుప్పల్ : చౌటుప్పల్, నారాయణపురం మండలాలకు మూసీ జలాలు అందించేందుకు రూపొందించిన లిఫ్ట్ పథకాన్ని ప్రభుత్వం నుంచి మంజూరు చేయించాలని కోరుతూ శ్రీఅంథోల్ మైసమ్మ జలసాధన సమితి నాయకులు బుధవారం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని హైదరాబాద్‌లో కలిసి వినతిపత్రం అందజేశారు. పోచంపల్లి సమీపంలో కొత్తగూడెం వద్ద మైసమ్మ కత్వ వద్ద లిఫ్ట్ ఏ ర్పాటు చేయడంతో రెండు మండలాలకు మూసీ జ లాలను అందించవచ్చని తెలిపారు. ఎమ్మెల్యేను కలిసినవారిలో రైతులు ముత్యాల భూపాల్‌రెడ్డి, కొంతం అనంతరెడ్డి, కంది లక్ష్మారెడ్డి, చీరిక రంగారెడ్డి, గోపి సుధాకర్, సుదర్శన్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, చీకూరి ఈదయ్య, వెన్‌రెడ్డి మోహన్‌రెడ్డి, పెంటారెడ్డి ఉన్నారు.

ఉగాది పురస్కారానికి ఎంపిక

భువనగిరి టౌన్: చౌటుప్పల్‌కు చెందిన అక్షర కళా భారతి సాహిత్య సాంస్కృతిక సంస్థ అందజేస్తున్న రాష్ట్రస్థాయి అక్షర పురస్కారానికి భువనగిరికి చెందిన ప్రముఖ కవి దండమూడి శ్రీ చరణ్ ఎంపికయ్యారు. 29న చౌటుప్పల్ లో నిర్వహించనున్న కార్యక్రమంలో పురస్కారం అందుకోనున్నారు.

నారబోయిన పాపయ్యకు నివాళి

మోత్కూరు: పట్టణంలోని లక్ష్మీనరసింహ ప్రింటింగ్ ప్రెస్ నిర్వాహకులు నారబోయిన పాపయ్య ఇటీవల మృతి చెందాడు. బుధవారం నిర్వహించిన దశదిన కర్మలో పలువురు పాల్గొని నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు రామచంద్రు గౌడ్, నాయకులు కోమటి మత్స్యగిరి, పట్వారి అంజయ్య, ఉయ్యాల అంజయ్య, బయ్యని రాజు, బుర్ర యాదయ్య ఉన్నారు.

దివ్యాంగులకు యూడీఐడీ కార్డులు

భువనగిరిటౌన్ : దివ్యాంగులకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా శాశ్వత యూనిక్ డిజెబిలిటీ గుర్తింపు (యూడీఐడీ) కార్డులు జారీ చేస్తుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారి నర్సింహారావు పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో సంబంధిత అధికారులతో స మావేశమై యూడీఐడీ కార్డుల జారీపై సమీక్షించారు. సదరం సర్టిఫికెట్ ఉన్నవారికి యూడీఐడీ కార్డులను వారి ఇళ్లకు పంపుతున్నట్లు పేర్కొన్నారు. కొత్తగా సర్టిఫికెట్ కావాల్సిన వారు, సదరం సర్టిఫికెట్ గడువు ముగిసి రెన్యూవల్ చేసుకోవాల్సిన దివ్యాంగులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. సమావేశంలో డీఆర్‌డీఓ నాగిరెడ్డి, ఎంపీఓ, ఏపీఓలు పాల్గొన్నారు.

వైభవంగా రథోత్సవం

బొమ్మలరామారం : మండలంలోని చీకటిమామిడిలో గల శ్రీ తిరుమలనాథ స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం రథోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. అర్చకులు కాండూరి లక్ష్మీనరసింహ చార్యులు ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ స ర్పంచ్ మచ్చ వసంతా శ్రీనివాస్ గౌడ్, బల్‌రామ్, మల్లాగౌడ్, శ్రీదేవి చంద్రమౌళి గౌడ్, బల్‌రామ్, చంద్రమౌళి పాల్గొన్నారు.

ఆరుగ్యారంటీల అమలులో విఫలం

చౌటుప్పల్ రూరల్: ఆరు గ్యారంటీ పథకాల అమలులో ప్రభుత్వం విఫలమైందని బీజేపీ రాష్ట్ర కమిటీ సభ్యుడు దూడల భిక్షం అన్నారు. మండలంలోని ఎస్.లింగోటంలో బుధవారం ప్రభుత్వ హామీలు అమలు కోసం ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు కైరంకొండ అశోక్, కృష్ణ, బత్తుల జంగయ్య, చినుకని మల్లేష్, శాఘ చంద్రశేఖర్‌రెడ్డి, బాతరాజు సత్యం, దిండు భాస్కర్, పాండు పాల్గొన్నారు.